
ప్రత్తిపాడు రక్తదాన శిబిరంలో దాతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న పీఏసీ మెంబర్, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం


రౌతులపూడిలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న మండల వైఎస్సార్ సీపీ నాయకులు


గోకవరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న తోట నరసింహం, శ్రీరాంజీ


ఏలేశ్వరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


మల్లవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీశివకుమారి తదితరులు

పండగలా వైఎస్సార్ జయంతి

- నియోజకవర్గాల్లో ఘనంగా జరిగిన వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి
- నివాళులు అర్పించిన వైఎస్సార్ సీపీ నేతలు, శ్రేణులు


తుని పట్టణంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి దాడిశెట్టి రాజా

తుని: అభివృద్ధి, సంక్షేమానికి ఆదర్శం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో మంగళవారం పండగలా జరుపుకొన్నారు. తునిలో శ్రీరామాసెంటర్లో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమాన్ని అందించిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. తండ్రి అడుగు జాడల్లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నడిచి ప్రజలకు మనసును గెలుచుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వం వైఎస్సార్ సీపీపై విమర్శలు గుప్పిస్తుందని విమర్శించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు యనమల కృష్ణుడు, తుని పట్టణశాఖ అధ్యక్షుడు మార్నీడు శ్రీను, జెడ్పీటీసీ పోతల సూర్యామణి, నాయకులు కలిదిండి సత్యనారాయణ రాజు, రేలంగి రమణాగౌడ్, పోతల రమణ, సకరు నాగేంద్ర నెహ్రూ, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వర రావు, నక్కా జాన్ ఆనంద్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రత్తిపాడు: మండలంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి జయంతిని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక లయన్స్‌క్లబ్ కమ్యూనిటీ హాలులో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర పీఏసీ మెంబర్, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వంద మందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ, ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, పార్టీ నాయకులు బెహరా దొరబాబు, గుడాల వెంకటరత్నం, శేరు కృష్ణ, రెడ్డినాయుడు, చిట్టిబాబు, లొండ బాబు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

- **ప్రత్తిపాడు రూరల్:** ఒమ్మంగి గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పేదలకు చీరలు పంపిణీ చేశారు. నాయకులు పెంటకోట నాగబాబు, దళే చిట్టిబాబు, కొప్పన గంగారావు, గొల్లపల్లి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.
- **రౌతులపూడి:** మండలం వ్యాప్తంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నాయకుడు వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్‌లో ఉన్న మహానేత విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూల మాలలతో నివాళులర్పించారు. పార్టీ శ్రేణులతో కలసి కేక్‌ను కట్ చేశారు. స్థానిక సీహెచ్‌సీలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎ.మల్లవరంలో మాజీ ఎమ్మెల్సీ, జిల్లా అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు అంగూరి లక్ష్మీశివకుమారి, పార్టీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి కాకి నాని ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండలంలోని రాజవరం, ములగపూడి, బలరామపురం, ఎస్.ఎస్.పట్నం, గిడజాం, గుమ్మరేగుల, బంగారయ్యపేట, శృంగవరం, ఎస్.పైడిపాల, రాఘవపట్నం గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, రౌతులపూడి ఉపసర్పంచ్ వాసిరెడ్డి భాస్కరబాబు, మండల కన్వీనర్ సీహెచ్‌వీవీ సత్యనారాయణ, సర్పంచులు సర్నం శ్రీను, వడ్ల సత్యనారాయణ, రాయి ప్రసాద్, పులి మదు, సైపురెడ్డి వెంకటరమణ, పార్టీ రాష్ట్ర బీసీ విభాగం అధికార ప్రతినిధి వెంకటరమణ, నాగేశ్వర రావు, అశోక్, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.
- **జగ్గంపేట:** పథకాలు అమలు చేసి వైఎస్సార్ ప్రజలకు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తోటనరసింహం అన్నారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న వైఎస్ విగ్రహానికి తోట నరసింహం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, జిల్లా పార్టీ నేత కె.శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరుటూరి వీర్రాజు, గిడియాల పెదకాపు, మండల పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్‌రాజా, సరకణం అచ్చిరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కాపారాపు ప్రసాద్, నేతలు పాల్గొన్నారు. జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కార్యాలయంలో ఆయన తండ్రి జ్యోతుల రామస్వామి వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మహానేత పాలన నేటి తరానికి ఆదర్శం

కిర్లంపూడి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పాలన నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట కో ఆర్డినేటర్ తోట నరసింహం అన్నారు. మండలంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాలెం, బూరుగుపూడి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు తోట నరసింహం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండలంలోని వైఎస్సార్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తోట అయ్యన్న, అడబాల సుబ్బారాయుడు, పాటంశెట్టి కృష్ణమూర్తి, ఓలేటి రాజు, అరిశె సత్యనారాయణ, అదారి మహేష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


అల్లిపూడిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న చింతకాయల చినబాబు తదితరులు


కత్తిపూడిలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

వైఎస్సార్ సీపీ నేత బండారు రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. మండలంలోని మల్లిసాల, వెంగయ్యమ్మపురం, రాజపూడి గ్రామాలలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు.

- **తొండంగి:** పేదల సంక్షేమసారథి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్య ఎ.వి.నగరం, పెరుమాళ్లపురంలలో నాయకుడు యనమల కృష్ణుడు, రాష్ట్ర పంచాయతీ వింగ్ సెక్రటరీ కొయ్యా మురళి పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కొత్తపాకలులో మండల కన్వీనర్ బత్తుల వీరబాబు, పార్టీ తుని నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ అంగుళూరి సుశీల రాణి తదితరులు, తొండంగిలో వైస్ ఎంపీపీ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు, ఎంపీటీసీ శివకోటి ప్రకాష్, పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ పెదిరెడ్ల సురేష్ వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జిల్లా కమిటీ సభ్యుడు సాపిశెట్టి చిన్న, బూత్ కన్వీనర్ల విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బెక్కం


ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

చంద్రగిరి, గాబురాజు, పెరుమాళ్లపురం ఉపసర్పంచ్ పెరుమాళ్ల లోవరాజు, కాలిన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. పైడికొండలో భారీ అన్నసమారాధన జరిగింది. పార్టీ నాయకులు మేడిశెట్టి దారబాబు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

- **కోటనందూరు:** బిళ్లనందూరులో ఎంపీపీ లగుడు శ్రీనివాసు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేతు చిన్నయ్యపాలెంలో వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి లాలం బాబ్జీ, అల్లిపూడిలో మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, జగన్నాధపురంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గొర్లి రామచంద్రరావు, కాకరాపల్లిలో రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు లంక ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- **కిర్లంపూడి:** వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని కాకినాడ రోటరీ క్లబ్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ ఆధ్వర్యంలో శృంగరాయునిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యువ నాయకులు తుమ్మల గంగాధర్, నకిరెడ్డి ఆదివిష్ణు చక్రం(విష్ణు), బస్వా శివకృష్ణ, నకిరెడ్డి సుధాకర్ హాజరై రక్తదానం చేశారు. కిర్లంపూడిలోని మండల పార్టీ అధ్యక్షుడు పెనగంటి రాజేష్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూపాలపట్నంలో బేరి బాబ్జీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
- **ప్రత్తిపాడు రూరల్:** ధర్మవరంలో వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు స్వగృహంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.
- **శంఖవరం:** మండలంలోని కత్తిపూడిలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అడపా సోమేష్ వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మండలంలోని శంఖవరం, జి.కొత్తపల్లి, గౌరంపేట, నెల్లిపూడి, కొంతంగి, కొత్తూరు, మండపం పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణుల వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.
- **అన్నవరం:** గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శెట్టిబత్తుల కుమారరాజా, ప్రత్తిపాడు నియోజకవర్గ పబ్లిసిటీ సెల్ ఇన్‌చార్జి సరమర్ల మధుబాబు, ఆశిన శ్రీనివాస్, యాళ్ల భాస్కర్, సింగంపల్లి రాము, గణేశుల బాబ్జీ, బలువు హరిబాబు, అరిగెల తాతయ్య దొర, ఉపసర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, ఎంపీటీసీ దడాల సతీష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- **గోకవరం:** స్థానిక పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు ఎంపీపీ సుంక శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహం, పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు దాసరి చినబాబు, సుంకర వీరబాబు, సుంకర వెంకటరమణ, పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- **ఏలేశ్వరం:** నగరంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవిందు ఆధ్వర్యంలో స్థానిక నర్సీపట్నంరోడ్, జిల్లా కార్యచరణ కార్యదర్శి సామంతుల సూర్యకుమార్, జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు ఆధ్వర్యంలో పాతబస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.
- **గండేపల్లి:** గ్రామంలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో తోట నరసింహం పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మురారిలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, ఎస్టీ రాజాపురంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఐటీ విభాగం జాయింట్ సెక్రటరీ తాళ్లూరు మధుకుమార్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కందిరెల్లి కామేష్, తాళ్లూరులో గ్రీవెన్స్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఒబిన్ని వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.


అన్నవరంలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


మురారిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షులు


కొత్తపాకలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వీరబాబు, సుశీలరాణి


ఎ.వి.నగరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన యనమల కృష్ణుడు, కొయ్యా మురళి


జగ్గంపేట వేడుకల్లో మాజీ మంత్రి తోటనరసింహానికి కేక్ తినిపిస్తున్న రావుల గణేష్ రాజా

క్లుప్తంగా

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్


ఫణి శ్రీధర్

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్‌కు డాక్టరేట్ లభించినట్టు ప్రో ఛాన్సలర్ ఎన్.సతీష్‌రెడ్డి తెలిపారు. కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఫణి శ్రీధర్ ప్రొఫెసర్ పీవీ లక్ష్మి నేతృత్వంలో «సిటీ స్కాన్ ఇమేజ్ వర్గీకరణ కోసం డీప్ లెర్నింగ్ మోడల్ మెరుగైన పనితీరు» అనే అంశంపై రీసెర్చ్ చేశారు. ఈ అంశంపై థీసిస్ గీతం యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందినట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ ఎన్.శేషారెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ ఎస్.రమాశ్రీ, ఎ.రమేష్, జి.సురేష్, టి.సుధారాణి, డీన్లు తదితరులు అభినందనలు తెలిపారు.

సమ్మెను విజయవంతం చేయాలని మోటారుసైకిళ్ల ర్యాలీ

ఏలేశ్వరం: కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 9వ తేదీన చేపట్టబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలో మంగళవారం మోటారుసైకిళ్ల ర్యాలీ చేశారు. ఆల్‌ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్‌యూనియన్, సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో ర్యాలీ

రౌతులపూడి: గ్రామంలో మంగళవారం సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ ప్రచార ర్యాలీ జరిగింది. ఆ పార్టీ ప్రతినిధి సామిరెడ్డి నారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఉపాధి కార్మికులకు రూ.600 వేతనం చెల్లించాలని, ఉపాధిహామీ పథకంలో ఏడాదికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని, మహిళలకు సున్నా వడ్డీతో డ్వాక్రా రుణాలు అందించాలని తదితర పలు డిమాండ్లతో నినాదాలు చేశారు. రత్నం, కుమారి, సూర్య ప్రకాశరావు, పండుబాబు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం

- రాజుపాలెం-రామవరం రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకపోతే ఉద్యమిస్తాం
- మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ తోట నరసింహం


విలేకరులతో మాట్లాడుతున్న తోట నరసింహం

కిర్లంపూడి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా అధ్వానంగా ఉన్న రోడ్ల నిర్మాణాలను చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ తోట నరసింహం అన్నారు. మంగళవారం పాలెంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాజుపాలెం-రామవరం రోడ్డుపై పెద్దపెద్ద గోతులు పడి స్థానికులు, వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నా ఏమి పట్టనట్టు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాజుపాలెం-రామవరం ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి నిరంతరం కృషి చేసి రూ.32 కోట్ల గ్రాంట్ తీసుకువచ్చామన్నారు. పనులు చేపట్టే నాటికి ఎన్నికలు రావడంతో పనులు ప్రారంభించలేకపోయామని తెలిపారు. రాజుపాలెం-రామవరం ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోతే త్వరలో రోడ్డుపై ధర్నా చేపట్టడం జరుగుతుందని తోట నరసింహం హెచ్చరించారు. ఈ రోడ్డుని ఆనుకుని ఉన్న గోనేడ, పాలెం, తామరాడ, రామచంద్రపురం, వీరవరం, రాజుపాలెం గ్రామాలకు చెందిన ప్రజలందరూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆయన వెంటనాయకులు కార్యకర్తలు ఉన్నారు.

శ్రీసంస్థానం సత్రం భూముల కౌలు వేలం మళ్లీ వాయిదా


తొండంగి వచ్చిన పిఠాపురం సత్రం అధికారులు

తొండంగి: పిఠాపురం శ్రీసంస్థానానికి చెందిన తొండంగిలో ఉన్న సత్రం భూములు కౌలు వేలం ప్రక్రియను అధికారులు మళ్లీ వాయిదా వేశారు. సత్రానికి సంబంధించి దాదాపు 478 ఎకరాల భూమికి పలు బిట్లుగా మూడేళ్లపాటు కౌలు వేలం నిర్వహించాల్సి ఉంది. మంగళవారం పిఠాపురం నుంచి ఈవో శ్రీరాములు ఇతర అధికారులు తొండంగి గ్రామానికి వచ్చారు. పోలీసు బందోబస్తు లేదన్న సాకుతో కౌలు వేలం ఈనెల 14కు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో రైతులంతా నిరాశతో వెనుతిరిగారు. కూటమి నేతల ఒత్తిడులతోనే అధికారులు తరచూ వేలం వాయిదా వేస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు.

ప్రత్తిపాడు సర్కిల్‌లో 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్'

ప్రత్తిపాడు: స్థానిక పోలీస్ సర్కిల్ పరిధిలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, రౌతులపూడి పోలీస్ స్టేషన్ల పరిధిలో మంగళవారం 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్' చేపట్టినట్టు ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఆయా స్టేషన్ల ఎస్సైలతో కలిసి దుకాణాలను తనిఖీ చేశారు. పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో ఉన్న పాన్‌షాపులు, దుకాణాలు, పొగాకు, గుట్కా వంటి అమ్మకాలపై తనిఖీ నిర్వహించారు. పొగాకు సంబంధిత ఉత్పత్తులు లభించలేదని సీఐ అప్పారావు తెలిపారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం ఎస్సైలు ఎస్ లక్ష్మీకాంతం, ఎస్.రామలింగేశ్వరరావు, జి.హరిబాబు, రౌతులపూడి స్టేషన్ హౌస్ ఆఫీసర్ డీవీ రమణ తదతర సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు అమ్మితే చర్యలు తప్పవు

శంఖవరం: పాఠశాలల సమీపంలో ఉన్న దుకాణాల్లో మత్తు పదార్థలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని అన్నవరం ఎస్సై జి.హరిబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ సూచనలు మేరకు కత్తిపూడిలో పాన్‌షాపులు, దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. దకాణాల యజమానులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండాలన్నారు.

మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి అమానుషం

గోకవరం: మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి అమానుషమని వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లా ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జి, జగ్గంపేట నియోజకవర్గ లీగల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. టీడీపీరాక్షస మూకలు నల్లపురెడ్డి ఇంటి మీద చేసిన దాడిని చూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం సిగ్గు పడే పరిస్థితి కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి రాజకీయ కక్షలను ప్రేరేపిస్తూ రాజకీయ కక్షలతో రెడ్ బుక్ పాలన అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకుని రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేయాలని గుల్లా ఏడుకొండలు పేర్కొన్నారు.

కుమ్మరిలోవ కాలనీ ఖాళీ చేయండి


కుమ్మరిలోవ నిర్వాసితులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాద్

తుని: పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో భాగంగా కుమ్మరిలోవ కాలనీని ఖాళీ చేయాలని తహసీల్దార్ ప్రసాద్ కోరారు. మంగళవారం తుని మండలం కుమ్మరిలోవలో రెవెన్యూ అధికారులు పర్యటించారు. పోలవరం కాలువ కోసం సేకరించిన స్థలాలను ఖాళీ చేయాలన్నారు. బాధితులకు పునరావాసం కోసం కేటాయించిన స్థలంలో మంచినీరు, విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. తక్షణమే ఇళ్లు ఖాళీ చేసి వెళ్లాలని ఆయన సూచించారు. ప్రస్తుతం స్థలం ఇచ్చినంత మాత్రాన తక్కువ వ్యవధిలో ఇళ్లు ఏలా కట్టుకుంటామని నిర్వాసితులు ప్రశ్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత తమపై ఉందని ప్రసాద్ అన్నారు.

బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్


ప్రత్తిపాడులో దత్తత స్వీకరించిన కుటుంబంతో ముచ్చటిస్తున్న కలెక్టర్ షణ్మోహన్


ప్రత్తిపాడు: జిల్లాలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ షణ్మోహన్ కోరారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రత్తిపాడులోని బంగారు కుటుంబంతో ముచ్చటించారు. స్థానిక ఇందిరా నగర్‌లో మాదే రమణ కుటుంబంతో మాట్లాడారు. వారితో సమావేశమై వారి అవసరాలను, కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్వయంగా తెలుసుకుని, నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. గృహం, కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి, పిల్లల చదువులు, ఉపాధి అవకాశాలు వంటి విషయాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈబంగారు కుటుంబాన్ని కలెక్టర్ దత్తత స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు షణ్మోహన్ విలేకరులతో మాట్లాడుతూ పీ 4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 1.02 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. రానున్న వారం రోజుల్లో జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించే కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు, పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి, జిల్లా ప్రణాళిక అధికారి పి.త్రినాథ్, ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, తహసీల్దార్ ఎం.సూర్యప్రభ, డిప్యూటీ ఎంపీడీఓ కేవీవీ కాశీ విశ్వనాథం, గ్రామ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించాలి

- డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు

ప్రత్తిపాడు: ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల ప్రగతిపై దృష్టి సారించాలని జిల్లా డిప్యూటీ కలెక్టర్ ఎ.శ్రీనివాసరావు కోరారు. విద్యార్థుల భవితకు ఉపాధ్యాయుడే బాధ్యత వహించాలన్నారు. మంగళవారం ప్రత్తిపాడు ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 10వ తేదీన జరుగనున్న మెగా పేరెంట్స్ డే నిర్వహణపై చర్చించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలిపాలన్నారు. పాఠశాలల అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్ బాబు, ఎంఈఓ వి రాజబాబులతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అఖిల భారతస్థాయి ఎ-గ్రేడ్‌లో ఆదిత్య విద్యార్థులు


అవార్డు అందుకుంటున్న ఎన్‌పీటీఈఎల్ లోకల్ చాప్టర్ కో ఆర్డినేటర్, చీఫ్ లైబ్రేరియన్

గండేపల్లి: అఖిల భారతస్థాయిలో జరిగిన ఎన్‌పీటీఈఎల్ పరీక్షల్లో సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించినట్టు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ కోర్సులలో విద్యార్థులు చూపించన ప్రతిభ ఆధారంగా 7200 కాలేజీలలో ఆదిత్య యూనివర్సిటీ 189వ స్థానం సాధించగా మద్రాస్ ఐఐటీ జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ తరుపున అవార్డు తీసుకున్నట్టు ఎన్‌పీటీఈఎల్ లోకల్ చాప్టర్ కో ఆర్డినేటర్, చీఫ్ లైబ్రరియన్ కె.అశోక్‌కుమార్ తెలియజేశారు. అఖిల భారతస్థాయిలో ఆదిత్య విద్యార్థులు 17 మంది టాపర్స్ నిలిచారని వీరికి దేశంలోని వివిధ ఐఐటీలలో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం ఉంటుందన్నారు. యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ ఎస్.సతీష్‌రెడ్డి, వైస్ ఛాన్సలర్ ఎంబీ శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్స్ ఎస్ రమాశ్రీ, ఆదిరెడ్డి రమేష్ తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.